www.vishalabharati.com
epaper:vishalabharati.com
TELANGANA POLITRICKS
పాలిట్రిక్స్
2023-2024
విశాల భారతి
vishalabharathi Telugu Daily
శనివారం, 02.09.2023
హైదరాబాద్
1.00 pm edition

పాలిట్రిక్స్

కేసీఆర్‌పై 'ఈటల' కేటీఆర్‌పై 'బండి'..!

బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చేలా బీజేపీ వ్యూహాలు

హరీశ్‌పై నర్సయ్య గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌పై డీకే అరుణ..

ప్రధాన నేతలపై పోటీకి బరిలో కీలక నేతలు

ప్రధాని బర్త్‌డే రోజు బీజేపీ ఫస్ట్ లిస్ట్

ఓటర్లకూ సవాల్‌గా మారనున్న ఓటింగ్..

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు మరింత హాట్ హాట్‌గా మారేలా కనిపిస్తున్నాయి. అందుకు కారణం బీజేపీ వేస్తున్న వ్యూహాత్మక అడుగులే అని తెలుస్తోంది. సాధారణంగా ఎన్నికలు జరిగినప్పుడు.. ప్రధాన అభ్యర్థులు బరిలో దిగే చోట.. ప్రత్యర్థి పార్టీలు.. బలహీన అభ్యర్థుల్ని పోటీకి పెడతాయి. ఎందుకంటే.. 'అక్కడ మనం గెలిచేది ఉండదు' అనే ఉద్దేశమే. అందువల్ల ప్రధాన నేతలకు గెలుపు తేలికవుతుంది. ఈ సారి మాత్రం తెలంగాణ ఎన్నికల్లో సీన్ మారబోతోంది. ఎందుకంటే.. బీఆర్ఎస్ ప్రధాన నేతలకు పోటీగా బీజేపీ తన ప్రధాన నేతలను బరిలో దింపబోతున్నట్లు తెలుస్తోంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బర్త్‌డే రోజు సెప్టెంబర్ 17న తెలంగాణలో బీజేపీ ఎన్నికల ఫస్ట్ లిస్ట్‌రిలీజ్ చేస్తారని తెలుస్తోంది. అందులో.. సిరిసిల్లలో మంత్రి కేటీఆర్‌కి పోటీగా బీజేపీ బండి సంజయ్‌ని రంగంలోకి దింపుతుందనీ.. అలాగే.. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌పై పోటీగా మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను బరిలో దింపుతుందని తెలుస్తోంది. ఇంకా రంగారెడ్డి జిల్లా, మహేశ్వరంలో మంత్రి సబితా ఇంద్రా రెడ్డిపై కొండా విశ్వేశ్వర రెడ్డి, మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై డీకే అరుణ, సిద్ధిపేటలో హరీశ్‌రావుపై మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, లాంటి ప్రధాన నేతలు తాడోపేడో తేల్చుకోబోతున్నారని తెలుస్తోంది.

కీలక నేతలకు కీలక నేతలే బరిలో దిగితే.. ఎవరికి ఓటు వేయాలన్నది ఓటర్లకు సవాల్‌గా మారుతోంది. అలాగే.. అధికార పార్టీ నేతలకు కూడా ఇది జీర్ణించుకోలేని అంశం అవుతుంది. ఈ కారణంగానే.. సీఎం కేసీఆర్.. గజ్వేల్‌తోపాటూ.. కామారెడ్డిలో కూడా బరిలో దిగుతున్నారనే ప్రచారం జరుగుతోంది. గజ్వేల్‌లో ఓడిపోతారనే భయంతోనే కేసీఆర్.. మరో చోటు చూసుకుంటున్నారని బీజేపీ విమర్శిస్తోంది. కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై ఎంపీ అర్వింద్‌ను బరిలో దింపుతుందనే ప్రచారం జరుగుతోంది.బీజేపీ తన మొదటి జాబితాని ఆల్రెడీ రెడీ చేసినట్లు తెలుస్తోంది. కానీ దాన్ని ఇప్పుడు కాకుండా.. సెప్టెంబర్ 17న తెలంగాణ వినోచన దినోత్సవం జరుపుతూ రిలీజ్ చేయడం మంచి పరిణామం అని పార్టీ పెద్దలు భావించినట్లు తెలుస్తోంది. 15 మంది సభ్యుల పేర్లతో తొలి జాబితా ఉంటుందని తెలిసింది. మొత్తంగా బీజేపీ నుంచి ఐదుగురు ఎంపీలు.. ఈసారి అసెంబ్లీకి పోటీ పడతారనే వార్తలొస్తున్నాయి. మొత్తంగా కీలక నేతలకు, ప్రధాన నేతల్ని బరిలో దింపడం ద్వారా.. బీజేపీ హైకమాండ్ ఈసారి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్ని ఆసక్తిగా మార్చబోతోందని తెలిసింది.

వన్ నేషన్.. వన్ ఎలక్షన్..!

ఏడు రాష్ట్రాల ఎన్నికలు.. 'జమిలీ' గా తెరమీదకు బీజేపీ

కేసీఆర్ లా మోడీ ముందస్తుకు వెళ్తారా?

సాహసం చేసే ధైర్యం ప్రధానికి ఉందా?

ప్రాంతీయ పార్టీలు జమిలీకి అంగీకరిస్తాయా?

2023 బీజేపీకి కలిసిరాలేదన్న కాంగ్రెస్..

'ముందస్తు' కు ధైర్యం చేయకపోవచ్చంటూ కామెంట్

కాంగ్రెస్ కు కలిసి వచ్చిన జోడోయాత్ర..

ఎమర్జెన్సీ పార్లమెంట్ మీటింగ్స్ ప్రకటనతో హాట్‌హాట్‌గా పాలిటిక్స్

విశాల భారతి,స్టేట్ బ్యూరో :

దేశ వ్యాప్తంగా మరోసారి ఎన్నికల సమరం మొదలైంది. ఏడు రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. జాతీయ పార్టీలు ఈ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేయాలని కసరత్తు షురూ చేశాయి. కాగా కర్ణాటకలో విజయం సాధించిన కాంగ్రెస్ ఈ ఎన్నికలు కలిసివస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తుంటే 2023 బీజేపీకి చేదు అనుభవమే మిగిల్చిందని ఆ పార్టీ నేతలు నిరాశలో ఉన్నారు. అయితే ఈ ఎన్నికలు జాతీయ పార్టీల్లో కదలికల్ని తీసుకువస్తున్నాయి. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఏడు రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించేదుకు కేంద్ర ఎన్నికల సంఘం ముందుకు రావడంతో బీజేపీ, కాంగ్రెస్ లో అలజడి మొదలైంది. బీజేపీ 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్' అంటూ మరోసారి తెరమీదకు రావడంతో ఇదే చర్చనీయాంశంగా మారింది.

ఎన్నికల సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అత్యవసరంగా పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేయడంతో మరింతగా ఆసక్తి నెలకొన్నది. మోడీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని ప్రతిపక్షాలు ఎదురుచూస్తుంటే బీజేపీ మాత్రం తమ పని తాము చేసుకుంటూ ముందుకు సాగుతోంది. మరో వైపు ప్రతి పక్షాలు ప్రధాని నరేంద్ర మోడీ తీరును తప్పుబడుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండడంతో గ్యాస్ ధరను రూ.200 లకు తగ్గించి ప్రజలకు చేరువయ్యేందుకే అని దుయ్యబడుతున్నారు. ఇది ఇలా ఉంటే రాఖీ పండుగ కానుకగా అన్న ప్రచారం ప్రజల దృష్టి మళ్లించేందుకే అని ఆరోపించారు.పైగా స్వయంగా పార్లమెంట్ ను సమావేశపరిచి జమిలీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమైనట్లు సమాచారం. కాగా 2023 బీజేపీకి కలిసి రాలేదని, అందుకోసమే 2024 లో ఎన్నికలు నిర్వహించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తుందని కాంగ్రెస్ నేతలు బాంబు పేల్చారు.

కాంగ్రెస్‌లో జోడో జోష్

ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద పార్టీ బీజేపీ. అత్యధిక సంఖ్యలో సభ్యులున్న పార్టీగా పేరుగాంచింది. తాజాగా ఎన్నికలు నిర్వహించిన రాష్ట్రాల్లో బీజేపీ వెనకబడింది. కొన్ని ప్రాంతాల్లో ఓటమిని చవి చూసింది. కాగా మోడీ పాలన పై ఆయా రాష్ట్రాల్లో కాస్త అసంతృప్తి కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడిగా రాహుల్ గాంధీ జోడో యాత్ర ప్రభావం చాలా వరకు చూపిందని చెప్పుతున్నారు ఆయా రాష్ట్రాల నేతలు. దేశ వ్యాప్తంగా మార్పునకు ప్రజలు కోరుతున్నారని కాంగ్రెస్ నేతలు చెప్పుతున్నారు. ఐతే తాజాగా 7 రాష్ట్రాలకు జరిగే ఎన్నికలు దేశ వ్యాప్తంగా ప్రభావం చూపుతాయని కాంగ్రెస్ బీజేపీ నేతలు భావిస్తున్నారు. ఇప్పటికే కర్ణాటక లోజరిగిన ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ మంచి బూస్టునివ్వగా తాజాగా ఈ ఏడు రాష్ట్రాల్లో కూడా విజయం సాధించాలని ఉవ్విళ్లూరుతోంది.

మోడీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే..

దేశానికి ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒకే దేశం, ఒకే ఎలక్షన్ అన్న నినాదాను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. కానీ అమలుకు మాత్రం నోచుకోలేదు. కారణం ఆయా రాష్ట్రాలు ఆయా ప్రభుత్వాలు అందుకు సమ్మతించకపోవడమే, కానీ తాజాగా ఏడు రాష్ట్రాలకు ఎన్నికల నిర్వహిస్తున్న సందర్భంగా బీజేపీ వన్ నేషన్, వన్ ఎలక్షన్ అంటూ వాదనలు తెరమీదకు తీసుకువచ్చింది. ఏడు రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించి వన్ నేషన్ వన్ ఎలక్షన్ అని ఎలా అంటారని ప్రతిపక్షాలు ఎద్దేవా చేశాయి. కానీ పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి తర్వాత ప్రధాని మోడీ ఏదైనా సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంటారా? లేక పార్లమెంట్ ను రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్తారా? అని తెలియాల్సి ఉంది? పార్లమెంట్ ను రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో బీజేపీ, ప్రధాని మోడీ ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. కానీ తెలంగాణ సీఎం కేసీఆర్ లా సాహసం చేస్తారా? ఒక వేళ అలా చేస్తే బీజేపీ కి కలిసివస్తుందా? అన్న ఆలోచనల్లో బీజేపీ నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణం ఇదే అని పార్టీలో చర్చసాగుతోంది.

జమిలీ ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రాపార్టీలకు కలిసి వస్తుందా? లేక నష్టం జరుగుతుందా? అన్న ప్రశ్న కూడా ప్రాంతీయ పార్టీల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రధాని మోడి జమిలీ కోసం నిర్ణయం తీసుకుంటే అయా రాష్ట్రాల పార్టీల నేతలు ఒప్పుకుంటారా? లేక వ్యతిరేకిస్తారా? కూడా మిలియన్ డాలర్ల ప్రశ్న. మోడీ కోసం రాష్ట్రాలు త్యాగం చేయాల్సి వస్తుంది కానీ, మోడీని వ్యతిరేకించే ప్రభుత్వాలు జమిలీ ఎన్నికలను నిరాకరిస్తారు. ఇలాంటి సందర్భంలో జమిలీ ఎన్నికలు అంటు బీజేపీ తెచ్చిన వాదనను ప్రజలు నమ్ముతారా? జమిలీ వాదనతో పార్టీకి నష్టం వాటిల్లే అవకాశాలు అధికంగా ఉన్నాయని చెప్పక తప్పదు.

కాంగ్రెస్‌కు కలిసి వచ్చిన 2023

కాంగ్రెస్ కు 2023 కలిసి వచ్చిందని చెప్పక తప్పదు. రాహుల్ పాదయాత్ర కలిసి రాగా తాజా ఎన్నికలు కూడా కాంగ్రెస్ కు కలిసివస్తాయని పార్టీ నేతలు దీమాను వ్యక్తం చేశారు. బీజేపీ ముందస్తు ఎన్నికలకు వెళ్తే కచ్చితంగా కాంగ్రెస్ గెలువు పక్కా అని ఆశాభావం వక్తం చేశారు. దీంతో బీజేపీ ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన లేదని 2024 ఎన్నికలు వెళ్లేందుకు అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెప్పుతున్నారు. బీజేపీ అనుకున్నట్లు జమిలీ ఎన్నికలకు వెళ్లే ఆలోచన ఆచరణకు మాత్రం అవకాశం లేదు. 2023 బీజేపీ కలిసిరాలేదు. దీంతో జమిలీ ఎన్నికలకు స్థానం లేదని చెప్పకతప్పదు. తాజా ఏడు రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పుంజుకునే అవకాశం ఉందని సర్వేలు చెప్పతున్నాయి. బీఆర్ఎస్ కూడా ఈ ఏడు రాష్ట్రాల్లో పోటీ చేస్తే కొత్తపార్టీని ప్రజలు ఆదరిస్తారా? లేదా అన్నది తేలనుంది. దీనితో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటీ కాగా మిగతా పార్టీలు ఏ మేరకు ప్రభావం చూపుతాయన్నది ఎన్నికలు నిర్ణయించనున్నాయి. అప్పటి వరకు కాస్తా ఓపిక పట్టాల్సిందే.

'జమిలి' ఉండబోదు

'బీజేపీ వ్యూహం' ఉత్త అంచనాలే

-జమిలికి వెళ్తే.. బీఆర్ఎస్‌కు లాభమా..? నష్టమా..?

నిజామాబాద్, విశాల భారతి:

ఇప్పుడు కొత్తగా జమిలి ఎన్నికల వార్తలు వైరల్ అవుతున్నాయి. బీజేపీ క్రమంగా బలహీనపడుతూ, కర్ణాటకా ఫలితాలతో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ బలపడుతున్న నేపథ్యంలో అత్యసవర పార్లమెంటు సమావేశాలు పెట్టి మూడు బిల్లులకు ఆమోదం తెలిపాలనే యోచనలో కేంద్రం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇందులో ఒకటి జమిలీ ఎన్నికలు వెళ్లాలని బీజేపీ భావిస్తోందని ప్రచారం జరుగుతోంది. త్వరలో తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, అసెంబ్లీ ఎన్నికలున్నాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ ఘోర ఓటమి పాలైతే.. పార్లమెంటు ఎన్నికల్లో ఇక కోలుకోలేని దెబ్బ పడుతుందని కేంద్రం భయపడుతోందనే వాదన వినిపిస్తున్నారు. దీనికి తోడు మోడీ పట్ల కొంత వ్యతిరేకత ఉన్నా.. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ హవా కొనసాగుతుందనే అంచనాల్లో కూడా ఆ పార్టీ శ్రేణులున్నాయి. జమిలీ ఎన్నికలు జరిగితే .. అసెంబ్లీకి కూడా అయాచితంగా ఓట్లు పడి కొన్ని సీట్లు గెలవచ్చని, ప్రాంతీయ పార్టీలతో పాటు నాలుగు రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు చెక్ పెట్టి .. బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయొచ్చనేది కేంద్రం వ్యూహంగా ప్రచారం చేస్తున్నారు. అలాగే ఇప్పుడు ప్రచారం జరుగుతున్న జమిలీ.. అంటే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఒక్కసారి పెట్టినా.. రెండు ఓట్లు ఒకే పార్టీకి పడతాయని భావించడం కూడా మూర్ఖత్వమే. ఎందుకంటే గతంలోనే ఓటరు ఎంతో చైతన్యవంతంగా ఓటేశాడు. అసెంబ్లీకి ఓ పార్టీకేస్తే.. పార్లమెంటుకు మరో పార్టీకి వేశాడు. కేవలం ఓ ఐదారు శాతం మాత్రమే ఇంట్లో చెప్పిన మాటలను బట్టో, ప్రభావితం చేయడాన్ని బట్టో రెండు ఓట్లు ఒకే పార్టీకి వేస్తారు తప్ప.. గంపగుత్తగా అసెంబ్లీ, పార్లమెంటు ఏ ఒక్కపార్టీ రెండ్రెండు ఓట్లు వేయరు. కేసీఆర్ పాలన టైమ్ అయిపోగానే.. మళ్లీ ఓ మూడు నెలల పాటు జమిలీ కోసం ఆగాల్సి వస్తుంది.. అప్పుడు అధికారం చేతిలో ఉండదు.. ఇప్పటికే ప్రకటించిన అభ్యర్థులు ప్రచారం చేయలేక నీరుగారిపోతారు.. విపరీతమైన ఖర్చు పెట్టాలి... అలా బీజేపీ .. కేసీఆర్ పై ప్రతీకారం తీర్చుకుని ఇటు కాంగ్రెస్‌ను, అటు బీఆరెస్‌ను కట్టిడి చేసి తను బలోపేతం కావాలని చూస్తోంది.. అనే ప్రచారాన్ని వైరల్ చేస్తున్నారు.కానీ.. ఇవన్నీ ప్రచారాలే, అంచనాలే. ప్రాక్టికల్‌గా ఇదంతా సాధ్యం కాదు. క్షేత్రస్థాయిలో ఓటరును అంత తక్కువ అంచనా వేయడం.. కేంద్రం ఇలా ఆలోచించి ముందడుగు వేస్తోంది.. ముందు జాగ్రత్త తీసుకుంటుంది అనే వాదనలు.. విశ్లేషణలూ ఉత్తవే. ఒక రకంగా చెప్పాలంటే ఇవన్నీ గాలి కబుర్లు. మాటలతో మభ్యపెట్టి భయపెట్టే దోరణి... బీజేపీ బలపడాలనే దింపుడుకళ్లెం ఆశలాంటిదే అని చెప్పాలి.

గెలుపు గుర్రాల ఎంపిక కసరత్తు..

ఎన్నికల కమిటీ సమీక్ష...

నియోజిక వర్గానికి ముగ్గురు ఎంపిక

119 నియోజికవర్గాలకు 1169 దరఖాస్తులు

కొన్నిప్రాంతాల్లో కుటుంబ సభ్యులపోటీ

విశాలభారతి స్టేట్ బ్యూరో:

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ లో ఎన్నికల కోలాబహాలం సందడిగా మారింది. పార్టీ నుండి పోటీ చేసే గెలుపు గుర్రాల వేటలో అదిష్టానం దూసుకుపోతుంది. అభ్యర్థుల ఎంపక చేసేందుకు సమీక్ష నిర్వహించారు.మొత్తం 29 మంది సభ్యులున్న ఎన్నికల కమిటి ఆయా నియోజిక వర్గాల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన తర్వాత ముగ్గురు అభ్యర్థులను ఎంపిక చేయనుంది. అటు నుండి అభ్యర్థుల లిస్టు స్క్రూటికీ కమిటికి చేరుతుంది. స్క్రూటిని కమిటీ నియోజిక వర్గాల్లో ఆరాతీసి ఫైనల అభ్యర్తిని ఖరారు చేయనుంది. దీనితో కాంగ్రెస్ పార్టీ నేతల్లో అలజడి మొదలైంది. ఎవరికి అవకాశం కల్పిస్తారు అన్న చర్చ సాగుతోంది. దీనితోడు గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిని చవి చూసిన వారికే అవకాశం కల్పిస్తారా లేక కొత్త వారిని ఎంపిక చేస్తారా అన్నది తేలాల్సి ఉంది.

ఇది ఇలా ఉంటే యువ నాయకత్వం పై కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టింది. రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాలని మొదటి నుండి కాంగ్రెస్ నేతలు చెప్పుతున్నారు. ఈ సారి ఎన్నికల్లో కచ్చితంగా యువతకు అవకాశం కల్పించేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. మరో వైపు వారసత్వ రాజకీయాల పై చర్చ సాగుతోంది. పార్టీలో మంత్రి,ఎంపీ, ఎమ్మెల్యే, పదవులు అనుభించిన వారు కూడా తిరిగి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధం గా ఉన్నారు. దానికి తోడు వారి కుమారులు, కుమార్తెలు కూడా పోటీ చేసేందుకు గాంధీ భవన్ లో దరఖాస్తు చేయడం ప్రత్యేకం..ఒక్కొక్క నియోజిక వర్గం నుండి సుమారు 8 దరఖాస్తులు రావడం తో పోటీ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక 119 నియోజిక వర్గాలనుండి 1069 దరాఖస్తులు రాగా ముషీరాబాద్ నుండి మాజీ ఎంపీ అంజనీకుమార్ తో పాటు తన తనయుడు అనీల్ కుమార్ కూడా దరఖాస్తు చేశారు.అటు మాజీ హో మంత్రి జానా రెడ్డి తోపాటు తన కుమారుడు కుడా దరఖాస్తు చేశారు. కరీంనగర్ నుండి కల్వకుంట్ల రమ్యారావు తో పాటు తన బంధులువు కూడా పోటీలో ఉన్నారు. దీనితో అభ్యర్థుల ఎంపిక కాంగ్రెస్ ఎన్నికల

కమిటీకి కత్తిమీద సామువంటిదే అని తెలుస్తుంది. ఇప్పటికే అభ్యర్థుల లిస్టును పూర్తి చేసిన ఎన్నికల కమిటీ పూర్తి వివరాలను స్క్రూటిని కమిటీకి అప్పగించడం తో ఊపిరిపీల్చుకుందని చెప్పవచ్చు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు కూడా పెరుగుతున్నాయి. అసంతృప్తి బీఆర్ఎస్ నేతలు నేరుగా కాంగ్రెస్ లో చేరేందుకు సుముఖతను వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఆయా నేతల క్యాడర్ కూడా కాంగ్రెస్ లో చేరాలని నేతల పై ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తుంది. అందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నేత మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సెప్టెంబర్ 6 ఖమ్మం జిల్లా లో కాంగ్రెస్ పార్టీ లో చేరి హస్తం గూటికి చేరుతారని వార్తలు వినిపిస్తున్నాయి. పైగా ఆయన పాలేరు నియోజికవర్గం నుండి పోటీ చేయాలని తన క్యాడర్ తేల్చి చెప్పింది.దీనితో ఆయన కాంగ్రెస్ నుండి పోటీ చేస్తారని స్పష్టం గా తెలుస్తుంది. ఇలా రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీ

నియోజిక వర్గాల నుండి ఆయా అభ్యర్థుల జాతకాలను పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతనే తుది ఫలితాలను వెల్లడించేందుకు అవకాశం ఉందని తెలుస్తుంది.కాగా సెప్టెంబర్ చివరి నాటిని 117 నియోజిక వర్గాలకు అభ్యర్థులను ఫైనల్ చేసి ఎన్నికల భరిలో దింపేందుకు కాంగ్రెస్ నిర్ణయించింది.అప్పటి వరకు కాంగ్రెస్ నేతల్లో అలజడులు తప్పవు..

లోకి ఇతర పార్టీ నేతలు రావడం తో అభ్యర్థులను ఎంపిక చేయడం కష్టం గా మారింది. ఇప్పటికిప్పుడు పార్టీ మారిన నేతలు టిక్కెట్ ఇస్తారా లేక పార్టీ కోసం పని చేసిన నేతలకు టిక్కెట్ ఇస్తారా అన్నది కూడా కాంగ్రెస్ నేతల్లో దడపుట్టిస్తుంది. ఇన్నాళ్లు పార్టీ కోసం పనిచేసిన నేతలు టిక్కెట్ ఆశించినా రాకుంటే కాంగ్రెస్ లో కూడా అసంతృప్తిగా మిగిలిపోతారా? లేక రెబల్ గా పోటీ చేస్తారా ? స్వతంత్ర అభ్యర్థిగా భరిలో నిలుస్తారా అన్నది తేలనుంది.

ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి సెమీఫైనల్ అని చెప్పక తప్పదు.. ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచితీరాలని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గా రెడ్డి గతం లో చెప్పారు. అది కాంగ్రెస్ పార్టీకి తప్పనిసరి అవసరం. అభ్యర్థుల ఎంపిక తో కాంగ్రెస్ పార్టీ మానసికంగా గెలిచినట్లే.ఒక వైపు అధికార పార్టీ పై ప్రజల్లో నమ్మకం పోయిందని సర్వేలు తేల్చడం, పార్టీ తీసుకున్న డిక్లరేషన్ లు కాంగ్రెస్ పార్టీని గెలుపుతీరానికి చేర్చుతాయని నేతలు అంచనా వేస్తున్నారు.